SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష సంపుటి : 07 సంచిక : 345 పేజీలు : 08, వెల రూ. 2 రూ/ మంగళవారం 17-02-2026


బిల్ గేట్స్‌తో మళ్లీ సమావేశం కావడంపై సీఎం చంద్రబాబు స్పందన

అప్పుడు ఐటీ విజన్.. ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంపై చర్చించామని వివరణ

అమరావతి సచివాలయంలో నా విజన్‌ను ఆయనకు వివరించానన్న చంద్రబాబు

ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తామని ఉద్ఘాటన

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ ప్రఖ్యాత దాతృత్వవేత్త బిల్ గేట్స్ సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు.

అమరావతిలోని సచివాలయంలో జరిగిన ఈ కీలక సమావేశంలో 'స్వర్ణాంధ్ర 2047' విజన్‌పై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు.

రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు కూడా ఈ భేటీలో పాల్గొని, రాష్ట్ర ప్రాధాన్యతా రంగాలపై బిల్ గేట్స్‌కు వివరించారు.

ఈ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా స్పందించారు.

1997లో తాను తొలిసారి బిల్ గేట్స్‌ను కలిసి ఐటీ రంగానికి సంబంధించిన తన విజన్‌ను పంచుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు.

"1997లో నేను తొలిసారి మిస్టర్ బిల్ గేట్స్‌ను కలిశాను. అప్పుడు ఆయనకు నా ఐటీ విజన్‌ను వివరించాను.

## అప్పుడు ఐటీ విజన్.. ఇప్పుడు

# స్వర్ణాంధ్ర 2047 లక్ష్యం

**ఆర్టీజీఎస్‌ను సందర్శించిన బిల్ గేట్స్..**

**ఆర్టీజీఎస్ సెంటర్ చూసి ఫిదా..**

**చంద్రబాబు విజన్‌పై ప్రశంసల జల్లు!**

**1997లో తొలిసారి బిల్ గేట్స్‌ను కలిశాను**

**టెక్నాలజీ వినియోగంపై ఆరా**



మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ ప్రఖ్యాత దాతృత్వవేత్త బిల్ గేట్స్ సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. అమరావతిలోని సచివాలయంలో జరిగిన ఈ కీలక సమావేశంలో 'స్వర్ణాంధ్ర 2047' విజన్‌పై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, **మిగతా 2లో**

## రైతులకు పూర్తి రక్షణ...

# రాహుల్ గాంధీ తప్పుదోవపట్టిస్తున్నాడు

యూఎస్, ఈయూ వాణిజ్య ఒప్పందాలపై కాంగ్రెస్ ఆరోపణలు ఖండించిన అమిత్ షా

రైతు, పాడి, మత్స్య రంగాలకు పూర్తి రక్షణ కల్పించామని వెల్లడి

యూపీఏ, ఎన్డీయే వ్యవసాయ బడ్జెట్లను పోల్చిన హోంమంత్రి

విషయంపై చర్చకు రావాలంటూ రాహుల్ గాంధీకి బహిరంగ సవాల్



అమెరికా, యూకే, ఈయూతో వాణిజ్య ఒప్పందాలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపణలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం తీవ్రంగా ఖండించారు. రాహుల్ రైతులను తప్పుదోవ పట్టించడంతో పాటు అబద్ధాలను ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఆయనకు చేతనైతే బహిరంగ చర్చకు రావాలని **మిగతా 2లో**

## 'లోకేష్, పవన్ పిల్లలకు కూడా ఇదే భోజనం తినిపించాలి'



❄నాసిరకం భోజనంతో ఇక్కడ పిల్లలకు చనిపోతుంటే శ్రీలంక వెళ్లి క్రికెట్ చూస్తున్న లోకేష్..

❄ఏపీలోని సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మరణాలపై సీఐడీ విచారణ జరపాలని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు డిమాండ్ చేశారు.

❄బిల్‌గేట్స్‌తో కూడా హాస్టల్ విద్యార్థుల భోజనం తినిపించగలవా చంద్రబాబూ? అని నిలదీశారు.

ఏపీలోని సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మరణాలపై సీఐడీ విచారణ జరపాలని వైఎస్సార్‌సీపీ నేత, **మిగతా 2లో**

## దేశంలోనే అగ్రగామిగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ



❖ప్రధాని నరేంద్ర మోదీ అండదండలతో సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన సాధారణ బడ్జెట్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ప్రవేశ పెట్టిన వ్యవసాయ బడ్జెట్ హర్షణీయమని ఎమ్మెల్సీ నాగబాబు అన్నారు. **మిగతా 2లో**

## బిల్ గేట్స్‌కు అమరావతి హృదయపూర్వక స్వాగతం పలుకుతోంది

**గేట్స్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యానికి ఏపీ సిద్ధం: మంత్రి లోకేశ్**

గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టారు.

సామాజిక మాధ్యమం ఎక్స్‌లో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్ చేశారు.



గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. బిల్ గేట్స్‌కు అమరావతి హృదయపూర్వక స్వాగతం పలుకుతోందని ఆయన పేర్కొన్నారు. **మిగతా 2లో**

## లడ్డుపై విషప్రచారం చేసింది మీరే...

# దాడులు చేసేది మీరే.

**'ఏపీలో లా అండ్ ఆర్డర్ లేదు'**

ఏపీలో లా అండ్ ఆర్డర్ లేదని మండిపడ్డారు మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత కారుమూరి నాగేశ్వరరావు.

గత కొంతకాలంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులపై జరుగుతున్న దాడుకు ఇందుకు ఉదాహరణ అని ధ్వజమెత్తారు.

'అంబటి రాంబాబు ఇల్లు, ఆఫీసుపై దాడి ఆటవికం, అరాచకం. లడ్డుపై కూటమి ప్రభుత్వం చేస్తున్న విష ప్రచారాన్ని అంబటి ప్రశ్నించారు.



గుంటూరు: ఏపీలో లా అండ్ ఆర్డర్ లేదని మండిపడ్డారు మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత కారుమూరి నాగేశ్వరరావు. గత కొంతకాలంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులపై **మిగతా 2లో**

## ఏఐ లీడర్‌గా ఉండేందుకు భారత్‌కు అన్ని అర్హతలు ఉన్నాయి

పూర్తిస్థాయిలో ఏఐ లీడర్‌గా ఉండేందుకు భారత్‌కు అన్ని అర్హతలు ఉన్నాయని ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ అన్నారు.

మనదేశంలో గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ జరగానికి కొన్ని గంటల ముందు శామ్ ఆల్ట్‌మన్ ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం.



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ఒక పూర్తిస్థాయి లీడర్‌గా ఎదిగే సత్తా ఉందని చాట్‌జీపీటీ సృష్టికర్త 'ఓపెన్‌ఏఐ' సీఈవో శామ్ ఆల్ట్‌మన్ ప్రశంసించారు. **మిగతా 2లో**

## ఆంక్షలు ఎత్తేస్తే.. డీల్ చేసుకుంటాం.. యూఎస్‌కు ఇరాన్ భారీ ఆఫర్

న్యూక్లియర్ ప్రోగ్రాం విషయంలో కాంప్రమైజ్ అయ్యేందుకు ఇరాన్ అంగీకరించింది.

ఈ విషయంలో యూఎస్‌తో డీల్ చేసుకునేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది.



న్యూక్లియర్ ప్రోగ్రాం విషయంలో కాంప్రమైజ్ అయ్యేందుకు ఇరాన్ అంగీకరించింది. ఈ విషయంలో యూఎస్‌తో డీల్ చేసుకునేందుకు కూడా **మిగతా 2లో**

## 'ఏపీలోనిరంకుశ పాలన సాగుతోంది'




▶▶ఏపీలో నిరంకుశ పాలన సాగుతోందని ధ్వజమెత్తారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి.

▶▶కూటమి ప్రభుత్వ పాలనలో విఫలమైందన్నారు. తమ తప్పిదాలను కప్పి పుచ్చుకోవడానికి కూటమి నేతలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు.

ఏపీలో నిరంకుశ పాలన సాగుతోందని ధ్వజమెత్తారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి. కూటమి ప్రభుత్వ పాలనలో విఫలమైందన్నారు. తమ తప్పిదాలను కప్పి పుచ్చుకోవడానికి కూటమి నేతలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దాలను ఏ ఒక్కటీ నెరవేర్చలేదని మండిపడ్డారు. 'ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను తప్పించుకోవడానికి **మిగతా 2లో**

అందుకే తమిళనాడు, కర్ణాటక నుంచి ఆహ్వానం

జనసేన రాష్ట్రానికో, ప్రాంతానికో పరిమితం కాదు

పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభం

రూ.2 కోట్లు విరాళం అందించిన అధినేత పవన్

'పార్టీలో నాయకుడిగా ఎదగాలనుకొనేవారు క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్త కష్టాన్ని గుర్తించాలి. పార్టీ ఉన్నతి కోసం ఉద్యమి, సాధక్, ప్రదాతగా మారి పనిచేయాలి.

అప్పుడే వారు సంపూర్ణ నాయకులుగా ఎదుగుతారు' అని డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

మహా శివరాత్రి సందర్భంగా ఉదయం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

పార్టీ తొలి సభ్యత్వం తీసుకున్న ఆయన కార్యకర్తల బీమా కోసం రూ.2 కోట్ల విరాళం చెక్కును పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి మనోహర్‌కు అందజేశారు.

జనసేన ఐదో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 26 నుంచి మొదలవుతుందని, పిఠాపురం నియోజకవర్గంలో మాత్రం ఒకవారం ముందు నుంచే ప్రారంభమవుతుందని పవన్ తెలిపారు.

'ఏ వ్యవస్థ అయినా మనుగడ సాధించాలంటే నిబద్ధత, నిజాయతీ కలిగిన నాయకత్వం చాలా అవసరం. జనసేన పార్టీకి వందలు, వేల మంది అవసరం లేదు.

## యువశక్తి అనే ఇంధనం మీదే

# పార్టీ నడుస్తోంది

**కార్యకర్త కష్టాన్ని గుర్తిద్దాం**

**పార్టీకి లక్షల మెదళ్లను కదిలించేవాళ్లు కావాలి**

**జనసేన పార్టీ భావజాలం చాలా బలమైనది**

జనసైనికుడికి, పార్టీ నాయకులకు మధ్య సమన్వయకర్తగా, పార్టీ పోరాటానికి మరింత బలాన్ని అందించి, కొత్త రక్తాన్ని తీసుకొచ్చి, సభ్యత్వ నమోదు చేయించే వారిని సాధక్‌గా, జనసేన చేస్తున్న ప్రజా, రాజకీయ పోరాటానికి పరోక్షంగా తమ వంతు సమయాన్ని, ఆర్థిక, సాంకేతిక, సేవా, మేధో సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారిని ప్రదాతగా వ్యవహరిస్తాం' అని పవన్ పేర్కొన్నారు.



పార్టీ ఉన్నతి కోసం ఉద్యమి, సాధక్, ప్రదాతగా మారి పనిచేయాలి. అప్పుడే వారు **మిగతా 2లో**

## బడ్జెట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లండి



⌘ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పల్లా పిలుపు

⌘రాష్ట్ర అసెంబ్లీ లో 2026-27 వార్షిక బడ్జెట్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.

⌘మొత్తం వివిధ అవసరాలకు రూ.3.32 లక్షల కోట్లకుపైగానే కేటాయింపులు జరిపింది. అయితే ఈ బడ్జెట్‌పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విమర్శలు చేస్తోంది. **మిగతా 2లో**

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు



**ప్యాపిలి ఫిబ్రవరి 16 (సీమ కిరణం న్యూస్ ) :** శ్రీ కృష్ణదేవరాయల జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని స్టేట్ బ్యాంక్ సమీపంలో గల గండికోట సప్లయర్స్ నందు బలిజ సంఘీయులు శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలను దైవ సమానంగా బలిజ సంఘీయులు ఆరాధిస్తున్నారని కావున శ్రీకృష్ణదేవరాయల జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో గండికోట రమేష్, శివసాయి స్కూల్ సురేష్, గండికోట చిన్నికృష్ణ, వీరాపురం రాము, కిషోర్, సుబ్రహ్మణ్యం,ఆకుల శ్రీరాములు,పగడాల కృష్ణయ్య, ఆలమూరి సురేష్ బాబు, గాజుల శ్రీనివాసులు, హరి, రామకృష్ణ సోము తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రధానం





**ప్యాపిలి ఫిబ్రవరి 16 (సీమ కిరణం న్యూస్ ) :** మహాశివరాత్రి సందర్భంగా పట్టణంలోని కిందికేరి లో గల కాశీ విశ్వేశ్వరాలయం కమిటీ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం బండలాగుడు పోటీలను కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ పోటీలలో మొదటి బహుమతిని ఏంగన్నపల్లె వృషభలు కైవసం చేసుకోగా ద్వితీయ,తృతీయ, నాల్గవ ఐదవ ఆరవ బహుమతులను నెలకొండ, బేసినేపల్లి, తుగ్గలి, అప్పేచెర్ల,ప్యాపిలి వృషభలు గెలుపొందాయి. మొదటి బహుమతిని శివ, చంద్ర బ్రదర్స్ ఎస్విటి టమాటా మార్కెట్ వారి చేతులమీదుగా మొదటి బహుమతిని ప్రధానం చేశారు, రెండవ బహుమతిని మాజీ ఎంపిటిసి రామ్మోహన్ యాదవ్, మూడవ బహుమతిని జగన్ టమాటో మార్కెట్, నాలుగవ బహుమతిని డాక్టర్ వరుణ్,వంశి బ్రదర్స్, ఐదవ బహుమతిని మౌలాలి,తిమ్మరాజు, ఆరవ బహుమతిని మంగలి రాజు, రంగనాయకులు చేతులమీదులుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## వాల్మీకి ఫెడరేషన్ కు నిధులు కేటాయించాలని బివిఎస్ నాయకుల ర్యాలీ

పెండింగ్లో ఉన్న అన్ని నిధులను తక్షణమే విడుదల చేయాలి

ఫెడరేషన్ కు ప్రత్యేక వార్షిక బడ్జెట్ కేటాయించాలి

బోయ వాల్మీకి సంక్షేమ పథకాల అమలుపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి




**తుగ్గలి ఫిబ్రవరి 16 (సీమ కిరణం న్యూస్ ) :** మండల కేంద్రమైన తుగ్గలి లోని వాల్మీకి సర్కిల్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన ( బోయ వాల్మీకి సమితి ) బివిఎస్ పత్తికొండ నియోజకవర్గం కార్యదర్శి తలారి చెన్నకేశవులు, బివిఎస్ తుగ్గలి మండల అధ్యక్షులు వి వి నాయుడు, బివిఎస్ తుగ్గలి మండల కార్యదర్శి బొల్లవానిపల్లె నాగరాజు లు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోయ వాల్మీకి సమాజ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ బోయ వాల్మీకి ఫెడరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది, కానీ నిధులు లేక వాల్మీకులు ఆర్థికముగా అభివృద్ధి చెందడం లేదు. అదే విధముగా వాల్మికులకు సంబంధించి నిరుద్యోగులకు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచు కోవడం కోసం ప్రత్యేకమైన బడ్జెట్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలని తెలిపారు. అనంతరం తహసిల్దార్ రవి కు వినతి పత్రం అందజేశారు. అనంతరం తహసిల్దార్ రవి మాట్లాడుతూ సంబంధిత అధికారులకు పంపిస్తామని మా వంతు సహకారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వల్లే వెంకటేష్, మామిళ్ళకుంట వైసీపీ మండల సెక్రెటరీ సత్యనారాయణ ( సత్తప్ప ), పగిడిరాయి డీలర్ సుంకన్న, జొన్నగిరి చెరువు నీటి సంఘం అధ్యక్షులు గుంతా రంగస్వామి, పెండేకల్ గ్రామం టీడీపీ అధ్యక్షులు సి.హరికృష్ణ, ఆర్ఎంపీ డాక్టర్ ఖాసీం నాయుడు, తుగ్గలి గ్యాంగ్గి అరవ శ్రీనివాసులు, తుగ్గలి చెరువు సురేష్, బివిఎస్ తుగ్గలి యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు తేజం చైతన్య రాజు



తెలుగు సింహాసనం పై సేవా సూర్యుడిగా దరహాసంతో వెలుగులు నింపుతూ మహాసభల మహోత్సవం మాణిక్యమై మెరిసిన తెలుగు శిఖరం చైతన్య రాజు/ రెండు ప్రపంచ తెలుగు మహాసభలు ఘనత మీది తరతరాలకు స్ఫూర్తిదాయకం తెలుగుకు వెలుగు భాషకు భరోసా తెలుగు సాంస్కృతిక దిక్సూచి ఆయనే మన తెలుగు తేజం చైతన్య రాజు/ చైతన్య పేరుగా చైతన్య స్వభావమై తెలుగు హృదయాల్లో జ్యోతి వెలిగించే జ్ఞాన దీపం మీరు మీ జీవితం ఎందరికో స్ఫూర్తిప్రబంధం చిరునవ్వులో ఆనందం ఎందరో పేదలకు ఆరోగ్య భరోసా మాటల్లో మాధుర్యం కార్యాల్లో కర్తవ్యం బలం/ మనసులో మనోధైర్యం మార్గంలో మహత్తర లక్ష్యం తెలుగు సంస్కృతిని సిరి సంపదగా కాపాడే సజ్జనులు మీరు/ తెలుగు భాషకు తలమానికమైన తపనతో సాంస్కృతికి సర్వస్వం అర్పించి వజ్ర సంకల్పంతో తెలుగు జాతిని ఏకతాటిపై నిలిపిన మహోన్నత వ్యక్తిత్వం మీది / తెలుగు వెలుగుల రారాజు మన చైతన్య రాజు/ క్రమశిక్షణ సాహిత్యం తెలుగు భాష పట్లఅభిరుచి సేవా భావం అందరినీ కలుపుకునే తత్వం అంకితభావం కలిపి తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నత మూర్తి రారాజు చైతన్య రాజు/ దీక్ష పట్టుదలతో పవిత్ర వేద భూమి కోనసీమ గడ్డపై మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు అమలాపురం మీ కిమ్స్ వైద్యశాల వేదికగా ఫిబ్రవరి 28 మార్చి 1వతేదీల్లో జరుగుతున్న సందర్భంగా తెలుగు తల్లి హృదయంలో ఆనందం చిగురిస్తుంది తెలుగువారికి మరో సంక్రాంతి పండుగ నిండుగా/ తెలుగు తల్లి కిరీటానికి మాణిక్యాలు మీరు సాహితీ పరిమళాలు ప్రపంచానికి పరిచయం చేస్తున్న మంచి మనసు మీది తెలుగు వైభవాన్ని వెలుగులోకి తెస్తున్న తెలుగు శిఖరం మీరు/ నడక కవి, అక్షర ప్రవీణ నల్లా నరసింహామూర్తి సీనియర్ తెలుగు లెక్చరర్ శ్రీ శ్రీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు

# రాష్ట్ర బడ్జెట్ ఆమోదయోగ్యమైన ఎమ్మెల్యే కోట్ల





**డోన్ టౌన్, ఫిబ్రవరి 16,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు సోమవారం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్పై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి మరియు ప్రజా సంక్షేమాన్ని ప్రధానంగా ఉంచుకుని రూపొందించిన ఈ బడ్జెట్ భవిష్యత్తు తరాలకు దిశానిర్దేశం చేసే పథకరూపం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ బడ్జెట్ సాధారణ ఆర్థిక లెక్కల సమాహారం మాత్రమే కాదని, ప్రజల ఆశలు--ఆకాంక్షలకు ప్రతిబింబంగా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచే విధంగా రూపొందించబడిన కార్యాచరణ ప్రణాళిక అని అన్నారు. గ్రామీణాభివృద్ధి నుంచి పట్టణాభివృద్ధి వరకు అన్ని రంగాలకు సముచిత ప్రాధాన్యత ఇచ్చినట్లు వివరించారు. వ్యవసాయ రంగానికి, అనుబంధ రంగాలకు గణనీయమైన నిధులు కేటాయించడం ద్వారా రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులకు రక్షణ కల్పించడం, సాగునీటి ప్రాజెక్టులకు పెరిగిన కేటాయింపులు చేయడం వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుతాయని చెప్పారు. పేదల గృహనిర్మాణానికి అధిక నిధులు కేటాయించడం ద్వారా సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల సంక్షేమానికి ప్రత్యేక కేటాయింపులు చేయడం సామాజిక న్యాయం సాధనకు దోహదమని తెలిపారు. విద్య, వైద్యం, మహిళా సంక్షేమం, పంచాయతీరాజ్, పురపాలక రంగాలకు తగిన నిధులు కేటాయించడం ద్వారా మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగవంతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పెట్టుబడులను ఆకర్షించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.విజన్ 2047 లక్ష్యంతో ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ సమగ్రాభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దృఢంగా ముందుకు తీసుకెళ్లే బడ్జెట్ ఇదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## పాత బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక పూజలు







**డోన్ టౌన్, ఫిబ్రవరి 16,(సీమ కిరణం న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని డోన్ పట్టణంలోని పాత బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం లో ఘనంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించి డోన్ నియోజకవర్గ ప్రజల సుఖశాంతులు,ఆయురారోగ్యాలు, అభివృద్ధి కోసం ఆయన ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులతో ఎమ్మెల్యే మాట్లాడి మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రభుత్వం ఆలయాల పరిరక్షణ, అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన తెలిపారు. పాత బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్న పత్రికలకు అక్రిడిటేషన్‌లో ఏర్పడిన సమస్యలు పరిష్కరించాలి

నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (NARA)

**విజయవాడ, ఫిబ్రవరి 16, (సీమకిరణం న్యూస్) :** రాష్ట్ర సమాచార & ప్రజా సంబంధాల శాఖ అమలు చేస్తున్న తాజా మీడియా అక్రిడిటేషన్ విధానాల్లో ఎంపానెల్‌మెంట్‌ను తప్పనిసరి అర్హతగా పరిగణించడం వల్ల చిన్న సర్క్యులేషన్ పత్రికలు, జిల్లా మరియు పట్టణ స్థాయి మీడియా సంస్థలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (NARA) పేర్కొంది. గతంలో స్టేట్ హెడ్‌క్వార్టర్స్ అక్రిడిటేషన్‌తో అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా కవర్ చేసిన చిన్న పత్రికలు, కొత్త నిబంధనల కారణంగా ప్రస్తుతం అక్రిడిటేషన్‌కు దూరమవుతున్న పరిస్థితి ఏర్పడిందని సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు చేరవేసే ప్రధాన మాధ్యమాలుగా చిన్న పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, స్థానిక సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే ప్రజాస్వామ్య వేదికలుగా అవి కొనసాగుతున్నాయని తెలిపింది. 20--30 సంవత్సరాలుగా నిరంతర ప్రచురణతో విశ్వసనీయతను నిలబెట్టుకున్న పత్రికలు కఠిన ప్రమాణాల వల్ల మూతపడే ప్రమాదం ఉందని, ఇది మీడియా వ్యవస్థ బలహీనపడే పరిస్థితికి దారితీస్తుందని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (NARA) అభిప్రాయపడింది.

జిల్లా స్థాయిలో అసమాన విధానాలు అమలు అవుతున్నాయి

ఏ-సంఘం దృష్టికి వచ్చిన అంశాల ప్రకారం

కొన్ని జిల్లాల్లో చిన్న పత్రికలకు 6--7 నెలల అటెండెన్స్, అధిక ఆధారాలు కోరుతుండగా, పెద్ద పత్రికలకు తక్కువ కాలం 3 నెలల క్లిప్పింగ్స్‌తోనే అనుమతులు ఇస్తున్నారు.

సమర్పించిన పత్రికల హాజరు పూర్తి స్థాయిలో నమోదు కాకపోవడం వల్ల అక్రిడిటేషన్ అవకాశాలు కోల్పోతున్నారు.

ప్రతి జిల్లాలో విడివిడిగా హాజరు ఆధారాలు కోరడం ప్రాయోగికంగా సాధ్యం కావడం లేదు.

గతంలో అమలులో ఉన్న సరళమైన విధానాలకు భిన్నంగా ప్రస్తుతం సాంకేతిక మరియు పరిపాలనా అడ్డంకులు పెరిగాయి.

ఏ-ఎంపానెల్‌మెంట్‌ను అక్రిడిటేషన్‌కు అడ్డంకిగా మార్చకూడదు

ప్రభుత్వ ప్రకటనల కోసం ఎంపానెల్‌మెంట్ అవసరం ఉన్నప్పటికీ, అక్రిడిటేషన్‌కు అది తప్పనిసరి అర్హతగా పేర్కొన్న స్పష్టమైన చట్టపరమైన నిబంధన లేదని సంఘం తెలిపింది. అందువల్ల ఈ విధానాన్ని పునఃపరిశీలించాలని కోరింది.

ఏ-నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (NARA) ప్రధాన డిమాండ్లు

1. గతంలో స్టేట్ హెడ్‌క్వార్టర్స్ అక్రిడిటేషన్ కలిగిన చిన్న పత్రికలను ప్రత్యేకంగా పునఃపరిశీలించాలి.
2. ఎంపానెల్‌మెంట్‌ను అక్రిడిటేషన్‌కు తప్పనిసరి అర్హతగా పరిగణించే విధానాన్ని నిలిపివేయాలి.
3. పత్రికల అనుభవం, నిరంతర ప్రచురణ, విశ్వసనీయతను ప్రమాణాలుగా తీసుకోవాలి.
4. చిన్న మరియు పెద్ద పత్రికలపై సమాన ప్రమాణాలు అమలు చేయాలి.
5. అటెండెన్స్ నమోదు వ్యవస్థను పారదర్శకంగా, డిజిటల్ విధానంలో అమలు చేయాలి.
6. పబ్లికేషన్ సెంటర్ హాజరును ప్రామాణికంగా పరిగణించి ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన అక్రిడిటేషన్లు ఇవ్వాలి.
7. ఈ మార్పు దశలో చిన్న పత్రికలకు ఒకసారి సడలింపు కల్పించి మూడు నెలల పత్రికలను ఒకేసారి సమర్పించే అవకాశం ఇవ్వాలి.
8. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు కనీసం రెండు అక్రిడిటేషన్లు చిన్న పత్రికలకు కేటాయించాలి.
9. తదుపరి నోటిఫికేషన్ నుంచి ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాలను కఠినంగా అమలు చేయవచ్చని సంఘం అంగీకరిస్తోంది.

ఏ-"మానవతా దృక్పథంతో ఒకసారి వెసులుబాటు అవసరం"







ప్రస్తుతం ఉన్న కఠిన నిబంధనలు చిన్న పత్రికలను ఆర్థికంగా, పరిపాలనా పరంగా నిలదొక్కుకోలేని పరిస్థితిలోకి నెడుతున్నాయని, గత విధానానికి అనుగుణంగా ఈ ఒక్కసారి మార్గదశక సడలింపులు ఇవ్వడం న్యాయం మాత్రమే కాకుండా మీడియా వ్యవస్థపై ప్రభుత్వ విశ్వాసాన్ని బలపరుస్తుందని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (NARA) పేర్కొంది. ఈ అంశంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన మార్గదర్శకాలు జారీ చేస్తుందని సంఘం ఆశాభావం వ్యక్తం చేసింది. నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (NARA)

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 65 ఫిర్యాదులు

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 16 (సీమ కిరణం న్యూస్ ) :** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) కల్లూరు పరిధిలో నా భార్య పేరు మీద ఉన్న ఒక ఎకర పొలం ను కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకోవాలని నా పై దాడులకు ప్రయత్నిస్తున్నారని వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, శిల్పా నందవనం కు చెందిన రిటైర్డు ఉద్యోగి భక్త వత్సలం ఫిర్యాదు చేశారు.

2) తెలంగాణ హై కోర్టులో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలుకు చెందిన గట్టి సుధాకర్ అలియాస్ డేవిడ్ రూ.2 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, వెంకన్న బావి, బాలాజీ విలాస్ కు చెందిన భాస్కర్ నాయక్ ఫిర్యాదు చేశారు.

3) నా స్నేహితులు ఇద్దరు కలిసి సిబిల్ స్కోర్ చెక్ చేస్తామని చెప్పి, డాక్యుమెంట్లు తీసుకొని , నా సంతకం ఫోర్జరీ చేశారని , శ్రీరామ్ ఫైనాన్స్ నుండి నోటీసులు పంపించి చీటింగ్ చేశారని కర్నూల్ , వీకర్ సెక్షన్ కాలనీ కి చెందిన మల్లికార్జున ఫిర్యాదు చేశారు.

4) ఎలాంటి ఆధారాలు, ధ్రువ పత్రాలు లేకుండానే ఒక వ్యక్తి నాకు రూ.25 లక్షలు ఇచ్చానని, తిరిగి ఇవ్వాలని, రౌడీ మూకలతో కలిసి చంపుతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని కర్నూల్ , ఎన్ఆర్ పేటకు చెందిన పారిక్ ఫిర్యాదు చేశారు.

5) కర్నూల్ లో దని లోన్స్ లో నా పాన్ కార్డు నెంబరు ఉపయోగించుకొని లోన్ తీసుకున్న వారి పై చర్యలు తీసుకోవాలని కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన కిరణ్ కుమార్ రెడ్డి ఫిర్యాదు చేశారు.



6) ప్రవేట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి గూడూరు కు చెందిన సుధాకర్ రూ . 2 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు నాగప్ప వీధికి చెందిన రవిశంకర్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు మన్సరుద్దీన్ , విజయలక్ష్మి లు పాల్గొన్నారు.

# శ్రీ గిరి క్షేత్రంలో వైభవంగా కామేశ్వరి..పరమేశ్వరుల కళ్యాణం

భారీగా తరలివచ్చిన భక్తజనం

కళ్యాణశీ నిర్వహిస్తున్న శ్రీనివాస నాయన, రమాదేవి

కళ్యాణం హాజరు అయిన భక్తులు

గౌరవయ్య ల నృత్యం

**ఆస్పరి ఫిబ్రవరి 16 (సీమ కిరణం న్యూస్ ) :** మహాశివరాత్రి పురస్కరించుకొని మూడురోజుల పాటు జరిగే శ్రీ పంచలింగేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని బిణిగేరి గ్రామ కొండల్లో శ్రీగిరి క్షేత్రంలో వెలసిన పంచలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వాహకులు శ్రీనివాసనాయన, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం కామేశ్వరి పరమేశ్వరుల కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా వేదపండితులు రాజుస్వామి, సంతోష్ స్వామి, బాలాజీ స్వామి,అనిల్ స్వామి,నరసింహ మూర్తి స్వాములు వేదమంత్రాలతో జరిపించారు. రాత్రి 12గంటలకు లింగోద్భవ సమయంలో జ్యోతిని వెలిగించారు. అనంతరం స్వామి వారి ఆలయంలో 4 గంటలకు గంగపూజ,గురుబిడ్డలకు కంకణధారణ నిర్వహించారు. ఉదయం 6 గంటలకు రుద్రహోమశీ, పుష్పాభిషేకం, ఆకులపూజ, మహామంగళారతి నిర్వహించి 11.15 ని"లకు మేష లగ్నము నందు కామేశ్వరి పరమేశ్వరుల కళ్యాణం వైభవంగా జరిపించారు. 12.30 ని"లకు చిగిలి గ్రామానికి చెందిన నాగలింగయ్య స్వామి, శంకరయ్యస్వామిలు వీరభద్రస్వామి వేషాధారణ వేయడంతో భక్తులు, చిన్నారులను ఆకట్టుకుంది. మధ్యాహ్నం 2 గంటలకు భక్తుల చేత గండాదీపం, 3 గంటలకు అంబలి ప్రసాదం అందించారు. సాయంత్రం 4:00 గంటలకు కామేశ్వరి సహిత పంచలింగేశ్వర ఉత్సవ విగ్రహాల ను పల్లకిలో కూర్చోబెట్టుకుని గంధంతో పల్లకి నందికోలు సేవ మద్య బసవేశ్వరుడిని ఊరేగింపుగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ గంధం ఉత్సవంలో శ్రీనివాసనాయన, రమాదేవి దంపతులను భక్తులు గంధంతో ముంచెత్తారు. రాత్రి 8గంటలకు స్వామి వారికి ఉయ్యాల సేవ, 9గంటలకు గొల్ల లక్ష్మన్న యాదవ్ చిగలి వారి ఆధ్వర్యంలో దుర్యోధన మహిసభ నాటక ప్రదర్శన నిర్వహించారు. పార్వతి పరమేశ్వరుల కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల చిరుమాన్ దొడ్డి, చిగిలి, నగరూరు, హాలిగేర, తంగరడోన, ఆస్పరి, శంకరబండ తదితర గ్రామాలతో పాటు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చి శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**కళ్యాణోత్సవంలో ఆలూరు ఎమ్మెల్యే బూసినే లీ విరుపాక్షి**

మండల పరిధిలోని వినిగిరి గ్రామ కొండల్లో శ్రీగిరి క్షేత్రంలో వెలసిన శ్రీ పంచలింగేశ్వర స్వామి ఉత్సవాలలో ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పాల్గొని స్వామివారి మొక్కలు చూసుకొని కళ్యాణాన్ని తిలకించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్, ఎంపిటిసి లక్ష్మీ, మాజీ మండల కన్వీనర్ రామాంజనేయులు, మాజీ సొసైటీ చైర్మన్ గోవర్ధన్, పాండు రాజన్న గౌడ్ వెంకటేష్, కౌలుట్ల పెద్దలు తలారి భీమన్న, గురుజి, నాగయ్య, వెంకటేష్, వీరేష్, సుధ, నాగరాజు, తిక్కయ్య, రంగన్న, తలారి సూరి, మూకన్న, దాసు, రవిచంద్ర, రవీంద్రబాబు, భాస్కర్, ధర్మరాజు, మూర్తి,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

